క్లుప్తంగా

బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని జలాల్‌పురంలో గల స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో 2 నెలల కాలపరిమితి కల్గిన బ్యూటీషియన్‌కోర్సులో నిరుద్యోగ యువతులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి పాసై ఉండి, 18 నుంచి 35 మధ్య వయస్సు కల్గి ఉండాలని అన్నారు. ఆసక్తి కల్గిన వారు తమ విద్యార్హత సర్టిఫికేట్స్‌లు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ ఫోటోలతో ఈ నెల 11న సంస్థలో నేరుగా హాజరు కావలెయునని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజనంతో కూడిన హాస్టల్ వసతి కూడ కల్పించబడుతుందని అన్నారు. ఇతర వివరాలకు 9133908000, 9133908111 మొబైల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నిధులు విడుదల చేయాలి

భువనగిరిటౌన్: బస్వాపురం ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయిన బీఎన్‌తిమ్మాపురం గ్రామ నిర్వాసితులకు రావాల్సిన నష్టపరిహారం, ఆర్అర్ ప్యాకేజ్ నిధులు విధులు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సోమవారం మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసిన వినతిపత్రం అందజేశారు. త్వరలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక మంత్రులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

జాతీయ వాదులకు మద్దతు తెలపాలి

రామన్నపేట : టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయవాదులకు మద్దతు తెలపాలని బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బీజేపీ అసెంబ్లీ ఎన్నికల కన్వీనర్ బండ మధుకర్‌రెడ్డి కోరారు. సోమవారం రామన్నపేట, ఇంద్రపాలనగరం ప్రభుత్వ కళాశాలలు పాఠశాలల్లో అధ్యాపకులను కలిసి ఓటునమోదు పత్రాలను అందజేశారు. గడువులోగా ఓటును నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందారపు లింగస్వామి, వనం అంజయ్య, పల్లపు దుర్గయ్య, దంతూరు సత్తయ్య, కృష్ణ, శ్రీరాములు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పకడ్బందీగా నిర్వహించాలి

వలిగొండ : ఓటరు జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని బీఎల్వోలకు భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బీఎల్వోలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఓటరు జాబితాలో మార్పు చేర్పులను జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. శనివారం, ఆదివారం నిర్వహించే స్పెషల్ డ్రైవ్ లో కొత్త ఓటర్ల నమోదు, మరణాల ఓటరు జాబితా సవరణ వివరాలను సంక్షిప్తంగా పరిశీలించి మార్పు చేర్పులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎస్ఐలు కరుణాకర్ రెడ్డి, మనోహర్, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతి

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం గ్రామ సమస్యలపై సోమవారం భూనిర్వాసితులు నూతనంగా వచ్చిన ఆర్డీఓ కష్ణా రెడ్డికి వినతిప్రతం సమర్పించారు. ఆర్డీఓ స్పందించి సమస్యలు అధికారులతో చర్చించి త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ ఉడుత శారద అంజనేయులు, మాజీ సర్పంచ్ రావుల నందు, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, మాజీ పాల సంఘం చైర్మన్ జిన్న నర్సింహ, ఉడుత మహేందర్, వల్లందాసు గండయ్య, వల్లందాసు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు, ఎఫ్‌టీఎల్, భఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనాలను కూల్చి వేయాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. చెరువులోకి మురుగు నీటిని కలుప వద్దని, దీంతో చెరువులోని స్వచ్ఛమైన నీరు కలుషితమవుతుందని, ఇలా కొనసాగించడం వల్ల నీటి చెరువులో ఉన్న చేపలు చనిపోతాయని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎడ్ల నరేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్, జనార్దన్ తదితరులున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

యాదగిరిగుట్ట : తుర్కపల్లి మండలంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను కాపాలలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. తుర్కపల్లి మండలం తిరుమలాపూర్‌లో సోమవారం గుంటుపల్లి సత్తయ్య అధ్యక్షత జరిగిన సీపీఐ మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. . సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు క్లెం కృష్ణ, మహిళా సమాఖ్యా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య, మహిళా సమాఖ్యా నాయకురాలు జిన్న రజిత, కలకుంట్ల సత్యనారాయణ, పంతులు నాయక్, భానోత్ రాజేందర్, బొట్టు భూమయ్య, భగవంతు, చందపల్లి కాశయ్య, కొరబోయిన పోశయ్య, దాసరి బాలయ్య, ఐలమ్మ, సిలివేరు స్వరూప, వట్టిపల్లి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాస పూజలు



భువనగిరిలోని దక్షిణేశ్వరాలయంలో అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు



భువనగిరిలోని పచ్చల సోమేశ్వారాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భువనగిరి : కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా పట్టణంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయం, శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ దక్షిణేశ్వర స్వామి దేవాలయం, ఖిలా నగర్‌లో శివాలయం, ఆజాద్‌రోడ్డులోని శివాలయంతో పాటు ఇతర శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు రావడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలను వెలిగించారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీ చైర్మన్ రత్నపురం శ్రీశైలం, అర్చకులు గోవర్ధన్, మహేష్, బాలు, బాలరాజు, సాగర్,నాగరాజు, ప్రవీణ్ శర్మ, నాయకులు ప్రమోద్ కుమార్, రవికుమార్, కూర వెంకటేష్, గంగాధర్, ఈరపాక నర్సింహ్మా, రాజు, రవీందర్‌రెడ్డి, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు

● ఎమ్మెల్యే సామేల్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రైతులను కోరారు. మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలోనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతుల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందని, సన్న రకం ధాన్యానికి కూడా వర్తిస్తుందని తెలిపారు. ధాన్యం తూకాలు వెంట వెంటనే చేస్తూ ఎగుమతులు చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాల వారికి తాగు నీరు అందించాలని, మూసీ ప్రక్షాళన కోసం రేవంత్‌రెడ్డి నడుం కట్టారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన మూసీ ప్రక్షాలనకు మద్దతుగా శాలిగౌరారం మండలం వంగమర్తి వద్ద 30 వేల మందితో మూసీ పునఃర్జీవన సభ నిర్వహించనున్నట్లు బునాదిగాని కాల్వ అభివృద్ధి కోసం మంజూరైన రూ.267 కోట్ల పనులకు పది రోజులలో టెండర్ల ప్రక్రియ పూర్తి కానున్నదని అన్నారు. మోత్కూరు అసెంబ్లీ నియోజకవర్గం రెవెన్యూ డివిజన్‌గా మార్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు.కార్యక్రమంలో తహసిల్దార్ రామ్‌ప్రసాద్, ఎంపీడీవో నిరంజన్‌వలి, ఏవో వడ్డేమాను కీర్తి, సింగిల్‌విండో మోత్కూరు, అడ్డగూడూరు చైర్మన్లు పేలపూడి వెంకటేశ్వర్లు, కొక్కుల నిరంజన్‌రెడ్డి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏఈవో అశోక్, సంఘ బంధం అధ్యక్షురాలు సంధ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, నాయకులు జి.లక్ష్మీనర్సింహ్మారెడ్డి, ఎం.మల్లారెడ్డి, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రెడ్డినాయక్ తండాలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కానుకుంట్ల రేఖ



ఆలేరులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ చైతన్య

భువనగిరి రూరల్ : రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కానుకుంట్ల రేఖ అన్నారు. సోమవారం ఆమె మండలంలోని రెడ్డినాయక్ తండా గ్రామంలోని ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్, పిట్టల రజిత, తాడూరి నర్సింహ, ఏపిఎం, నాయకులు రమేష్ నాయక్, కానుకుంట్ల కొండల్, మంజి నాయక్, కొండమడుగు అశోక్, రఘు నాయక్, శ్రీనివాస్ నాయక్, సక్రు నాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : రైతులు తాము పండించిన పత్తి పంటలను దళారుల చేతిలో అమ్ముకుని మోసపోవద్దని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీమల్లికార్జున కాటన్ మిల్, శారాజీపేటలో శ్రీనిధి కాటన్ మిల్‌లో పత్తి కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మాధర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేష్, మార్కెట్ కమిటీ డైరక్టర్లు ఎగ్గిడి యాదగిరి, సుంచు కిష్టయ్య, ఇల్లందుల మల్లేశం, సింగిల్ విండో డైరక్టర్ బీసు కృష్ణంరాజు, వస్పరి స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో సామూహిక దీపోత్సవం



శివాలయంలో సామూహిక దీపారాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఈఓ భాస్కర్‌రావు

యాదగిరిగుట్ట: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో సామూహిక దీపోత్సవాన్ని ఆలయ ఈఓ భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తిల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించారు. శ్రీస్వామి క్షేత్రానికి వచ్చిన మహిళలకు దేవాదాయ శాఖ ఆదేశాలతో ఉచితంగా పసుపు, కుంకుమ, దీపోత్సవానికి కావాల్సిన సామాగ్రిని ఉచితంగా అందజేశారు. శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ సామూహిక దీపోత్సవం వేడుకను మహిళ భక్తులు వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసంలో దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అఖండ దీపారాధన వద్ద పసువు, కుంకుమ, కనుము, వక్కలు, ఖర్జూర పండు, తమలపాకులు, గాజులు, లడ్డూ ప్రసాదం, తాంబూలములను ఉచితంగా ఇచ్చే కౌంటర్‌ను ఆలయ ఈఓ భాస్కర్‌రావు, ప్రారంభించారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థికసాయం

సాక్షి ఎఫెక్ట్..



సానియాను సన్మానిస్తున్న గ్రామస్తులు

రామన్నపేట : మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు సాధించిన శోభనాద్రిపురం గ్రామానికి చెందిన ఎండీ సానియాను సోమవారం గ్రామస్తులు సన్మానించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించి ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న సానియా గురించి అక్టోబర్ 27న సాక్షి దినపత్రికలో ప్రచురితమైన 'పేదింట మెరిసిన విద్యాకుసుమం' కథనానికి స్పందించి అదే గ్రామానికి చెందిన తెలంగాణ వెటర్నరీ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముక్కాముల దుర్గయ్య ఇరవైవేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ముక్కాముల సత్తయ్య, గంగుల రాఘవరెడ్డి, కంచి శంకర్, కంచి నర్సింహ, దేశోజు బ్రహ్మచారి, కడారి శివకుమార్, నల్లబోలు యాదయ, తాడూరి సోమయ్య, బొడిగె సుందరయ్య, సైదులు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ నవీన్ కుమార్



మాట్లాడుతున్న తుర్కపల్లి ప్రత్యేక అధికారి సురేష్

యాదగిరిగుట్ట: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అడిషనల్ డీఆర్‌డీఓ, మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే పై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 3 నుంచి 30వ తేదీ వరకు చేపట్టిన సమగ్ర సర్వేకు సంబంధించిన డాటా ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నివేధికను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మాలతి, సూపరిండెంట్ వినోద్ రెడ్డి, టి ఓ టి రాజు, ఏవో శ్రీ ఉమా, ఉపాధ్యాయులు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఈ నెల ఆరు నుంచి మండలంలో తలపెట్టిన ఇంటింటి సమగ్ర సర్వేలో ఎన్యూమరేటర్‌గా నియామకం అయిన సిబ్బంది విధిగా పాల్గొనాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఎన్యూమరేటర్‌ల అవగాహన సమావేశంలో మాట్లాడారు. ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా 85 మంది సిబ్బందిని ఎన్యుమరేటర్‌లుగా నియమించినట్లు చెప్పారు. సమగ్ర ఇంటింటి సర్వే ఫారంలో కుటుంబ యజమాని చెప్పిందే రాయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, ట్రైనర్ ఉమాశంకర్ పాల్గొన్నారు.

మోటకొండూర్: నేటి నుంచి గ్రామాల్లో నిర్వహించే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన సర్వేను పకడ్బందీగా చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎన్ శ్రీధర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సూపర్‌వైజర్‌లు, ఎన్యూమరేటర్‌లు, డాటా ఎంట్రీ ఆఫరేటర్‌లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. గ్రామాల్లో సర్వేకి వచ్చిన వారికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిర, ఎంఈఓ రఘురాంరెడ్డి, ఎంపీఓ చంద్రశేఖర్, టీఓటీ నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని యాదగిరిగుట్ట ఎంపీడీఓ నవీన్ కుమార్ అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వేకు నియమించిన ఎన్యుమరేటర్స్, సూపర్‌వైజర్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మందికి తీసుకొస్తుందన్నారు. ఈ సర్వేలో ప్రజల ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి రాజకీయ కుల వివరాలను పకడ్బందీగా సేకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ సలీమ్, ఎంఈఓ యామిని, ఉపాధ్యాయులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సర్వేలో పొరపాట్లకు తావుండొద్దు

చౌటుప్పల్ : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి సమాచారాన్ని సేకరించాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జరిగిన శిక్షణలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, శిక్షణ అధికారి నరేందర్‌రెడ్డి, ఎన్యూమరేటర్లు, సూపర్ విజన్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వే పక్కాగా సమాచారం సేకరించాలని మోత్కూరు మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య అన్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లు, డేటా ఆపరేటర్లకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి యాదయ్య మాట్లాడుతూ సర్వేలో జరిగే పొరపాట్లకు ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నిరంజన్‌వలి, ఎంఈవో తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

కుంటుంబ సర్వేపై శిక్షణ

సంస్థాన్ నారాయణపురం: సమగ్ర ఇంటింటి కుంటుంబ సర్వేపై సోమవారం సంస్థాన్ నారాయణపురంలో ఉపాధ్యాయులు, వీఏవో, వీఎస్ తదితరులకు శిక్షణ ఇచ్చారు. పారదర్శకంగా సర్వే నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జైపాల్‌రెడ్డి, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీఓ నర్సింహ్మారావు, ఎంఈఓ శ్రీనివాస్ ఉన్నారు.

బొమ్మలరామారం : సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు.మండలంలోని మల్యాల రైతు వేదికలో సోమవారం ఎన్యూమరేటర్‌లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్, ఎంఈవో రోజా రాణి, ఎఎస్‌వో శారధ, దినేష్ కుమార్ ట్రైనర్, సూపరిండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీవో వెంకట రమణ పాల్గొన్నారు.

రాజాపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సర్వే శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంఓల ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ కిషన్ ఉన్నారు.

భువనగిరి రూరల్ : సమగ్ర ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర సర్వేపై ఉపాధ్యాయులకు, సూపర్ వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, సీపీఓ శ్యాముయల్, ఎంపీఓ దినాకర్, నరేందర్ రెడ్డి, ఎంపీఎస్ఓ బాల్ నర్సయ్య, ఎంఈఓ నాగవర్ధన్ రెడి పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసగిస్తున్న పాలకులు

వలిగొండ : పాలకులు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగులను మోసగిస్తున్నారని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన డీవైఎఫ్ఐ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ డిక్లరేషన్ పేరుతో యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, వారిని ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కవిడే సురేష్, ధ్యానబోయిన యాదగిరి, వడ్డెమాను మధు, దేశపాక బాబు, ప్రశాంత్, గణేష్, శ్రీకాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరుబాటకు తరలిన సర్పంచులు



హైరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పోచంపల్లికి చెందిన మాజీ సర్పంచులు

భూదాన్‌పోచంపల్లి: సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు సోమవారం తలపెట్టిన చలో హైదరాబాద్ సర్పంచుల పోరుబాట కార్యక్రమానికి మండలం నుంచి పలువురు మాజీ సర్పంచులు తరలివెళ్లారు. బంజారాహిల్స్ పెద్దమ్మగుడి దగ్గర వేదిక వద్దకు వెళ్లకుండానే సర్పంచులను పోలీసులు ఎక్కడక్కడకి అరెస్ట్ చేసి సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. కాగా పోచంపల్లి మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులను అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు ఉంచుకొని అనంతరం వదిలిపెట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పక్కీరు లావణ్యదేవేందర్‌రెడ్డి, పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, మట్ట బాలమణిదర్శన్, గోరళ్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఆలేరురూరల్: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆలేరు ప్రాంతానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.జ్యోతిరాజు, ఫిజికల్ డైరక్టర్ గడసంతల మధుసుదన్ సోమవారం తెలిపారు. ఆలేరు మండలం శారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు దూడల అంజలి, ఐల అర్పితలు ఉమ్మడి జిల్లా 68వ క్రీడల్లో ఎస్‌జీఎఫ్ కబడ్డీ అండర్-14 విభాగంలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. ఈనెల 7,8,9 తేదీలలో తుర్కపల్లి మండలం మాదాపూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, రాజేశ్వరావు, నర్సీరోద్దీన్, కాంతారావు, శ్రీనివాస్ కృపాకర్, సంగీత, తదితరులు అభినందనలు తెలిపారు.

హామీలన్నీ సగమే



మాట్లాడుతున్న జహంగీర్

చౌటుప్పల్ : మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తప్పిస్తే ఇతర హామీలన్నీ సగంసగమే అమలవుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సోమవారం చౌటుప్పల్ పట్టణంలో జరిగిన సీపీఎం మున్సిపల్ కమిటీ ద్వితీయ మహాసభలో ఆయన మాట్లాడారు. జమిలీ ఎన్నికలకు సీపీఎం వ్యతిరేకమన్నారు. సమావేశంలో నాయకులు కల్లూరి మల్లేశం, మాటూరి బాలరాజు, బట్టుపల్లి అనురాధ, బూర్గు కృష్ణారెడ్డి, పాష, బండారు నర్సింహ్మా, గోపగోని లక్ష్మణ్, కరుణాకర్ పాల్గొన్నారు.

వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

భువనగిరి క్రైం : వాహనదారులు ప్రమాదాల నివారణకు విధిగా హెల్మెట్ ధరించాలని పట్టణ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సోమవారం వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. తనిఖీల్లో పట్టణ ఎస్ఐలు కుమారస్వామి, లక్ష్మీనారాయణ, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రానికి చెందిన రావుల నాగేశ్, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన చేనేత కార్మికుడు మారేపల్లి శేఖర్ కుటుంబాలకు సోమవారం అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్, సుంకి సాయికుమార్, వేముల నరేశ్, కొయ్యడ లింగస్వామి, సిద్దుల దయాకర్, బిజ్జ బాలకృష్ణ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

కబ్జాకు పాల్పడితే చర్యలు

బీబీనగర్: చెరువు స్థలాలను కబ్జాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల నీటిపారుదల శాఖ ఏఈ దీప్తి అన్నారు, మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలో గల లింగమయ్య కుంట అలుగును ధ్వంసం చేసి మట్టిపోసి కబ్జా చేయడంతో ఆమె సోమవారం పరిశీలించారు. తిరిగి మరమ్మతుల చేపడతామని అన్నారు.

అంతర్జాతీయ క్రీడలకు ఎంపిక

బొమ్మలరామారం: మండలంలోని కంచల్ తండాకు చెందిన ధీరావత్ సింధు, మాడోత్ శ్రావణి అంతర్జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు. నేపాల్‌లో అక్టోబర్ 27,28 తేదీల్లో జరిగిన ఇండో-నేపాల్ యూత్ గేమ్స్ ఇంటర్ నేషనల్ చాంపియన్‌షిప్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

ఉర్సుకు ఏర్పాట్లు చేయాలని వినతి

భువనగిరిటౌన్: ఉర్సు ప్రభుత్వం తరఫున ఏర్పాట్లు చేయాలని సోమవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ షరీఫ్ జిల్లా కలెక్టర్ హనుమంతరావును కలిసి వినత్రి పత్రం అందజేశారు. నవంబర్ చి 20వ తేదీ వరకు ప్రత్యేక ప్రార్థలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని అన్నారు. సోమవారం పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక దంత వైద్యులు అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బాధితురాలికి పోలీసులు సోమవారం అందజేశారు. పల్లెర్ల గ్రామానికి చెందిన కన్నెబోయిన కవిత అక్టోబర్4న నల్లగొండకు వెళ్లింది. అక్కడ బస్టాండ్‌లో సెల్ ఫోన్ పోవడంతో ఆత్మకూరు(ఎం) మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో సెల్‌ఫోన్ అచూకీ సూర్యాపేటలో ఉన్నట్లు అగుపించడంతో తెప్పించారు. దీంతో అట్టి సెల్ ఫోన్‌ను బాధితురాలికి అందజేశారు.

అవగాహన పెంచుకోవాలి

మోత్కూరు : ఆరోగ్యంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మోత్కూరు మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్తి కార్యక్రమంలో భాగంగా సోమవారం రామన్నపేట ఏరియా వైద్య బృందంచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఎం.గిరిజ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి వాటి పట్ల తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఎం.డి.అరాఫత్, ఫార్మాసిస్టు అన్నపూర్ణ, ఏఎన్ఎం లలిత,పద్మ తదితరులున్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని ఉన్నత ప్రభుత్వ పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీ అయినా 7గురు ఉపాధ్యాయులకు సోమవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఉపాధ్యాయులకు విద్యార్థులు పూలు చల్లుతూ స్వాగతం పలికారు.అనంతరం గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో సన్మాన గ్రహితలు యాదగిరిరెడ్డి.బత్తుల దశరథ, గోవర్ధన్‌రెడ్డి ,మాధవి,నజీమున్నీసా బేగం, పురుషోత్తంరావు, ఉపాధ్యాయులు కవిత,మాజీ సర్పంచ్ జాల మల్లేష్,పంచాయతీ కార్యదర్శి సురేష్, పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలి

రామన్నపేట : భూ ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. సోమవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో సబ్బంగుట్టలో రోడ్డు నిర్మాణం చేసిన ప్రదేశాన్ని పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణవేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్, కల్లూరి నాగేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సంస్థాన్ నారాయణపురం, జనగాం, సర్వేల్, గుడిమల్కాపురం గ్రామాలలోని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి జైపాల్ రెడ్డి సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఏవో పావని తదితరులున్నారు.

చార్జీల పెంపుపై హర్షం

భువనగిరి రూరల్ : తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా మండలంలోని అనంతారం మహాత్మా జ్యోతిబా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ హేమలత, వైస్ ప్రిన్సిపాల్ నరేష్, పాపన్న, చందు పాల్గొన్నారు.